# కదిలిన గులాబీ దండు..

## ప్రతిపక్షాల గుండెల్లో గుబులు

- **అచ్చంపేటలో చెక్కు చెదరని బీఆర్ఎస్ దళం**
- **ర్యాలీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో పెరిగిన జోష్**

అచ్చంపేట, అక్టోబర్ 16: అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చెక్కు చెదరలేదని మరోసారి రుజువైంది. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా బీఫాం తీసుకోని అచ్చంపేటకు వచ్చిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు స్వాగతం పలికేందుకు స్వచ్ఛంధంగా భారీగా తరలివచ్చిన గులాబీదండును చూస్తే ప్రతిపక్షాల గుండెల్లో గుబులు మొదలైందని చెప్పవచ్చు. అక్కడక్కడ కొందరు పార్టీని వీడినంతమాత్రన అచ్చంపేటలో బీఆర్ఎస్‌పార్టీ పనైపోయిందని విర్రవిగే ప్రతిపక్షాలకు సోమవారం తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలను చూస్తే ఇక అచ్చంపేటలో బీఆర్ఎస్ పార్టీని ఢీకొనే సత్తా ఇతర పార్టీలకు లేదనేది స్పష్టమైంది. దాదాపు పదివేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారు. అచ్చంపేటలో బీఆర్ఎస్‌ను గెలిపించే బాధ్యత తామే తీసుకుంటామని సంకేతాలు ఇచ్చేవిధంగా గులాబీ దండు తరలివచ్చింది. గ్రామాలు, పల్లెల్లో గులాబీ పార్టీ ఎంత బలంగా ఉందో మరోసారి తెలిసిపోయింది. పేదలు, రైతులు, ప్రజల గుండెల్లో పదిలంగా గులాబీ పార్టీని వీడదిసేశక్తి ఏపార్టీకి లేదని నిరూపితమైంది. చారకొండ మండలం నుంచి ప్రారంభమైన బైక్‌ర్యాలీ, వంగూరు, ఉప్పునుంతల మీదుగా శ్రీశైలం–హైదరాబాద్ రహదారి గుండా కొన్ని కిలోమీటర్ల వరకు ట్రాఫిక్‌జామైంది. కొన్ని కిలోమీటర్ల వరకు బైక్‌ర్యాలీ కొనసాగింది. ర్యాలీ బీఆర్ఎస్‌శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. వెళ్లిన నాయకుల వెంబడి ఓట్లు లేవని గెలిపించే సైనికులుగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చారు. ఒక్కరోజులోనే ఇంతపెద్ద ఎత్తున గులాబీ సైనికులు తరలి వచ్చి ప్రతిపక్షాల గుండెల్లో గుబులు పుట్టించేవిధంగా ర్యాలీ కొన్ని మీటర్ల వరకు కొనసాగడం ద్వారా బీఆర్ఎస్ అచ్చంపేటలో గెలుపునకు నాందిగా బీఆర్ఎస్‌శ్రేణులు గిన బీఆర్ఎస్ సైనికు భావిస్తున్నారు. ఇది శాంపిల్ మాత్రమేనని అసలైన ఆట ఈనెల 26న సీఎం కేసీఆర్ సభకు తరలివచ్చే జనాన్ని చూస్తే తెలిసిపోతుందని చెబుతున్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న గువ్వల



మాట్లాడుతున్న ఇంతియాజ్‌ఇసాక్



ఉప్పునుంతలలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ



దేవుల తండా నుంచి ర్యాలీ

### గువ్వల గెలుపు ఆపే శక్తి ఎవరికీ లేదు

అచ్చంపేట, అక్టోబర్ 16: ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఫాం తీసుకొని వస్తే ఇంతపెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలి లను చూస్తే మరోసారి గువ్వల బాలరాజు గెలుపును ఆపే ప్రసక్తి ఎవరికి లేదని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి ఇంతియాజ్‌ఇసాక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే గువ్వల కలిసి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. గువ్వల లాంటి వ్యక్తిత్వం కల్గిన వ్యక్తి ఉండడం అచ్చంపేట ప్రజలు అదృష్టంగా భావించాలని అన్నారు. ఇంత అభిమానం ఉన్న క్యాడర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీని ఎవరు ఏమీ చేయలేరన్నారు. సీఎం కేసిఆర్‌కు అతిదగ్గరగా ఉంటూ అచ్చంపేట అభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమిస్తు పనిచేస్తున్న గువ్వల మరోసారి గెలువడం వల్ల సాగు నీరు సాధించి సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు.

అచ్చంపేటను ఆగం కానివ్వొద్దు అవకాశం ఇచ్చిన కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడ్డామో ప్రజలు గమనించాలని, మరోసారి అచ్చంపేటను ఆగం కానివ్వకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని జిల్లా రైతు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్ అన్నారు. ర్యాలీనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అచ్చంపేట ప్రశాంతంగా ఉందన్నారు. కొందరు కుట్రదారులు, హైదరాబాద్‌లో ఉండే వారు ఒక్కటై గువ్వల బాలరాజును ఓడించి అచ్చంపేటలో చేజిక్కించుకునేందుకు వస్తున్నారని అన్నారు. అలాంటి వారి ఆటలు సాగనీవ్వకుండా అచ్చంపేటను దోపిడి, దొంగల చేతిలో పెట్టి తర్వాత ఇబ్బందిపడోద్దని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శరన్నవరాత్రులు



ఉప్పునుంతలలో గాయత్రీదేవీగా పూజలందుకుంటున్న అమ్మవారు

### గాయత్రీదేవీగా అమ్మవారు

ఉప్పునుంతల, అక్టోబర్ 16 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు అమ్మవారు గాయత్రీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శాలివాహన వాడ, బీసీ కాలనీ, గట్టుకాడిపల్లి, కంసానిపల్లి, వెల్టూర్ తదితర గ్రామాల్లో మండపాల వద్ద ప్రత్యేక పూజలను చేశారు.

**అమ్రాబాద్‌లో..**

అమ్రాబాద్, అక్టోబర్ 16 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అమరేశ్వరాలయంలో, దండోరా కాలనీలో దండోరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవార్లు సోమవారం గాయత్రీదేవీ అలంకరణలో భక్తులు అమ్మవారికి పూజలు చేశారు.

**లింగాలలో..**

లింగాల, అక్టోబర్ 16 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు గాయత్రీదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

**అచ్చంపేటలో**

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 16 : గాయిత్రీదేవీగా అమ్మవారు దర్శనిమిచ్చారని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన, మహానివేదన తీర్థప్రసాద వితరణ చేస్తారని తెలిపారు.

**బల్మూరులో..**

బల్మూరు,అక్టోబర్16: దేవి నవరాత్రి ఉత్సావాలల్లో భాగగా సోమవారం గాయత్రీదేవిగా అమ్మవారు రెండోవ రోజు భక్తులకు దర్శనం ఇచ్చింది. మండలంలోని జినుకుంట, గోదల్, మహదేవపూర్, మంగళకుంటపల్లి, తుమ్మెన్‌పేట, కొండనాగుల, బల్మూరు, పోలిశెట్టిపల్లి గ్రామల్లో అమ్మవారి మండపాల దగర భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.



అమ్రాబాద్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



లింగాలలో గాయత్రీదేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు



అచ్చంపేట వాసవీ ఆలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు

## నాణ్యమైన వైద్యసేవలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 16 : నాణ్యమైన వైద్యసేవలను రోగులకు అందించాలని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. సోమవారం వంద పడకల దవాఖానను తనిఖీ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యంకోసం వచ్చిన రోగులకు దవాఖానలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్యసేవల నాణ్యత విషయంలో రాజీలేదని నిరంతరం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేయనని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్‌తారాసింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశోక్‌ప్రసాద్, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రమశిక్షణ కమిటీ రాష్ట్రచైర్మన్‌గా రాజశేఖర్



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 16 : దివ్యాంగుల క్రమశిక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ తెలిపారు. హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం హరితప్లాజా హోటల్లో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కౌన్సిల్ బాడీ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సామాజికంగా, ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి సంపూర్ణంగా బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త దస్తగిరి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్టేట్ కౌన్సిల్ బాడీ ఆమోదించింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు రాజేందర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం తొలి సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దివ్యాంగులకు పెన్షన్ రూ.500 నుంచి 1500 పెంచారని ప్రస్తుతం ఈ పెన్షన్ రూ.4016కు పెంచారని భవిష్యత్తులో రూ.6016 పెరగవచ్చన్నారు. దివ్యాంగుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడావత్ రవి, వెంకటయ్య, గట్టు రఘునందన్ రెడ్డి, రామ్మోహన్, ఇంతియాజ్, బాలీశ్వరయ్య, రామస్వామి, పద్మమ్మ, అంజి, భాస్కర్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 16 : రాబోవు శాసనసభ ఎన్నికలను సజావుగా ,ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపిరాం కోరారు. సోమవారం సాయంత్రం డివిజన్‌లోని తాసీల్దార్లు,రెవెన్యూ సిబ్బందిలతో ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలనుసారంగా నియమ నిబంధనలతో పాలు సలహాలు,సూచనలు చేశారు. విధుల పట్ల ఆలసత్యం వహిసూస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శైలేంద్రకుమార్, పాండునాయక్, నాయబ్ రాములు, మీసేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపానకం ధ్వంసం

బల్మూరు,అక్టోబర్16: మండలంలోని అంబగిరి గ్రామంలో బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు అచ్చంపేట అబ్కారీ సీఐ కృష్ణయ్య సోమవారం తెలిపారు. మొత్తం 800లీటర్ల పానం, నేల్లమట్టం చేశామన్నారు. గ్రామల్లో నాటుసార తయారి చేసే వ్యక్తుల సమాచారం ఇస్తే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సతీశ్‌కుమార్, బాలరాజు, సిబ్బంది ఆంజనేయులు, బాలయ్య, బంతిలాల్, అసిఫ్ తదితరులు ఉన్నారు.